


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

ఖమ్మం

శుక్రవారం 17-5-2024

పేజీలు :8


## గురుకుల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయుటపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే16 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల, గురుకులాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయడానికి ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో విద్యార్థుల యూనిఫామ్ అందజేతపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో చదివే విద్యార్థులందరికీ యూనిఫామ్ అందజేయాడానికి విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయం తో పనిచేయాలన్నారు. జిల్లాలో మొత్తం 2,48,837 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 1,15,980 మంది బాలురు, 1,32,857 మంది బాలికలు ఉన్నారన్నారు. మహిళా గ్రామైక్య సంఘాలతో యూనిఫామ్ కుట్టడానికి కార్యాచరణ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని, అందుకు తగ్గట్టుగా యూనిఫామ్ తయారు కావాలన్నారు. 1185 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులను యూనిఫామ్ లు కుట్టడానికి గుర్తించామన్నారు. పాఠశాలల్లోనే కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి, నిర్ణీత సమయంలోగా యూనిఫామ్ లు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిఇఓ సోమశేఖరశర్మ, ఏపిడి నూరొద్దీన్, ఆర్ఎంఓ రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో బిజెపి పార్టీ గ్రాఫ్ పెరిగింది

- ఖమ్మంలో విజయం మనదే తాండ్ర వినోద్ రావు
- ఖమ్మం లోనే ఉంటూ..కార్యకర్తల కు తోడుంటా
- పతి ఎన్నికలలోనూ భాగస్వామిని అవుతా



**ఖమ్మం ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ పరిధిలో బిజెపి గ్రాఫ్ గణనీయంగా పెరిగిందని పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. బీజేపీ ఈ ఎన్నికల్లో గెలవబోతోందని చెప్పారు. ఖమ్మం లోనే స్థిర నివాసం ఏర్పరుచుకుని కార్యకర్తలకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

రానున్న స్థానిక సంస్థల్లో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. గురువారం ఖమ్మం నగరంలో జరిగిన బిజెపి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మీడియా సహాయం మర్చిపోలేనిదని, మనస్ఫూర్తిగా జిల్లా అభివృద్ధి కావాలని వారు కోరుకున్నారని అన్నారు. ఏ ఒత్తిడి లేకుండా పని చేశారని చెప్పారు. రాజకీయాలు , మతాలకు అతీతంగా ఖమ్మం సమగ్ర అభివృద్ధి కోసం యుద్ధం చేశామని, ఇందులో మనం గెలుస్తున్నామన్నారు. బిజెపి, టిడిపి జనసేన , ఎంఆర్పిఎస్ కలిసికట్టుగా ఎన్నికల్లో పని చేశాయన్నారు. పార్లమెంటు ఎన్నికల వరకు ఒక ఫేస్ అయిపోయింది, రెండో ఫేస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, తర్వాత స్థానిక సంస్థలు. ఎన్నికలు ఉన్నాయనీ ఆ ఎన్నికల్లో తన భాగస్వామ్యం ఉంటుందన్నారు. వ్యాపారాలు పక్కన పెట్టి ఖమ్మంలో, పాల్వంచలో అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాలు, ప్రజా సేవ చేస్తానని ప్రకటించారు. దేనికైనా టైం ఉంటదని, మన టైం స్టార్ట్ అయిందన్నారు. అందరు కష్టపడ్డారు ఫలితాలు ఈవీఎంలో నిక్షిప్తమై ఉన్నాయని సైలెంట్ ఓటింగ్ జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా బిజెపికి ఖమ్మంలో పెద్ద ఊపు వచ్చిందని, ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి కూడా ఫోన్ వచ్చిందని తెలిపారు. ప్రతి పక్షాలు పెద్ద ఎత్తున ధనం ఖర్చు పెట్టాయన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ.. మీరంతా ఎంపీ అభ్యర్థులేనని పార్టీ అభ్యర్థి అనడంతో ప్రతి ఒక్కరు పట్టుదలతో

మిగతా 3లో

## శేషగిరిరావు అంత్య క్రియల్లో పాల్గొన్న నామ నాగేశ్వరరావు

### శేషగిరిరావు కు కడసారి వీడ్కోలు పలికిన నామ



**తల్లాడ మే 16 ప్రజా జ్యోతి.:** తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , డీసీఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ రాయల శేషగిరి రావు అంత్యక్రియలు గురు వారం ఆయన స్వగ్రామం మిట్టపల్లి లో జరగగా పార్టీ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆయన భౌతిక దేహానికి పూల దండ వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, ఘనంగా నివాలర్పించా రు. కుటుంబ సభ్యులను పలకరించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అంతిమ యాత్ర లో కడ వరకు శేషగిరిరావు పాడే మోసి, తుది వీడ్కోలు పలికి, సానుభూతి తెలిపారు. దాదాపు రెండు కిలో మీటర్ల మేరకు పాడే మోసి, రాజకీయ మిత్రునికి కడసారి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ నుంచి కూడా శేషగిరిరావు తో తనకు ఎంతో అనుబంధం ఉందని చెప్పి, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తుది వరకు ఆయన పార్టీకి ఎంతో సేవ చేశారని అన్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేసిన నాయకుడని కొనియాడారు. మంచి నాయకుడిని కోల్పోయామని పేర్కొన్నారు. జిల్లా రాజకీయా ల్లో ఆయనది ప్రత్యేకమైన ఒరవడి అని , ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొ న్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నామ స్పష్టం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని కోరుకున్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూములను నిరంతరం పర్యవేక్షించాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మే16 ప్రజా జ్యోతి:** ఇవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షించాలని ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి, స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని, ఈ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, అనుమతి లేకుండా ఎవరు లోపలికి వచ్చే వీలు లేదని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజతో సిసి కెమేరాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. రిటర్నింగ్ అధికారి స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలశాఖ అధికారి శ్యామ్ ప్రసాద్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, సిబ్బంది హుస్సేన్, భద్రత అధికారులు, అధికారులు, తదితరులు వున్నారు.

# ఎం ఎల్ సి ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే16 ప్రజా జ్యోతి.:** వరంగల్-ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఏ నెల 27న, కౌంటింగ్ జూన్ 5న ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. 142 మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను పోలింగ్ విధులకు నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఏఆర్వో లతో సమావేశమై ఏర్పాట్ల గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 83879 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 50676 మంది పురుషులు, 33199 మంది మహిళలు, 4 గురు ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. రిజర్వ్ తో కలుపుకొని 129 బ్యాలెట్ బాక్సులు అవసరం ఉందని ఆయన తెలిపారు. 15 ఫ్లయింగ్ స్క్వాడ్, 24 ఎంసిసి, 24 ప్రత్యేక వీడియో బృందాల ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీకి బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో




ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు ఆయన అన్నారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, సత్యనారాయణ, ఎంవిఐ వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాం ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ రోడ్లు భవనాలు శాఖ ఏఈ దంపతులు.

**సత్తుపల్లి మే 16 ప్రజా జ్యోతి ఆర్. సి:** డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం నికి రోడ్లు భవనాల శాఖలో ఎఈ గా పనిచేస్తున్న రామిశెట్టి శ్రీనివాసరావు, సంధ్యా దంపతులు ఎంతో విలువైన పుస్తకాలను సత్తుపల్లి లో బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల లో పాల్గొనేందుకు ఉపయోగపడే విలువైన గ్రంథాలను లైబ్రేరియన్ మల్లికార్జునరావు కు గురువారం సాయంత్రం అందించారు. వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు హాజరయ్యే పేద యువతీ, యువకులకు అవసరమైన పుస్తకాలు అందించామని వీటి ద్వారా విద్యార్థులు కాంపిటేషన్లకు ప్రిపేర్ అయ్యే విధంగా జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు స్పోర్ట్స్ బుక్స్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అందజేశారన్నారు. వీటిని విద్యార్థులు ఉపయోగించుకొవాలి అని కోరారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి.

### ౦ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్.

**కారేపల్లి,మే16,ప్రజాజ్యోతి:** ఈ నెల 27వ తేదీన జరగబోయే ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియర్ కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అంటే ప్రశ్నించే గొంతుక అని ,నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి అని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగమైన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ



ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్సీ ఓటర్లు మద్దతు ఇస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన తీన్మార్ మల్లన్నను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్నకు అవకాశం ఇస్తే ఆ సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు.



# రమేష్ కుటుంబాన్ని ఎన్నారైల పరామర్శ.

**కారేపల్లి ,మే16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల సీనియర్ టిడిపి నాయకులు కంచి రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన ఎన్నారై చౌదరీస్ సతీష్, సంపత్, విజయ్, ఉదయ్ లు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంచి రమేష్ కుటుంబాన్ని గురువారం ఎన్నారైలు, కమలాపురం గ్రామస్తులు పరావ ౦ర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచి రమేష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, చిన్నారుల భవిష్యత్తుకు తమవంతుగా సహాయపడతామన్నారు. కంచి రమేష్ కుమారులు కంచి గురుసాయి దుర్గ వరప్రసాద్, కంచి తరుణ్ లను పరామర్శించి, రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దూదిపాళ్ళ భాస్కరరావు, పోలూరి రామారావు, వేములూరి కొటాచారి, గంగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కంచి రమేష్ చిత్రపటానికి ప్రముఖ నాయకులు నివాళి.



**కారేపల్లి, మే 16 ప్రజా జ్యోతి :** సింగరేణి మండలానికి చెందిన టిడిపి వీరాభిమాని, సీనియర్ నాయకులు కంచి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండల కేంద్రంలోని వైయస్ఎన్ గార్డెన్స్ లో గురువారం జరిగిన ఆయన దశదినకార్యక్రమంలో మండలంకు చెందిన పలువురు నాయకులు రమేష్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, పగడాల మంజుల, మండేపూడి శ్రీనివాసరావు, తలారి చంద్రప్రకాష్ ,మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, పి ఎస్ ఆర్ యూత్ నాయకులు ముత్యాల సురేష్, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్నా), గమిడి నరసింహారావు, బానోత్ హతిరాం, అడపా పుల్లారావు తదితరులు ఘన నివాళు లర్పించారు.

# దార్ల బేబీ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట నాయకులు డాక్టర్ మట్టా.....

**సత్తుపల్లి మే 16 ప్రజా జ్యోతి ఆర్. సి:** మండల పరిధిలో ని రామనగరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దార్ల బేబీ



కుటుంబాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ఆమె స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి, వారిని ఓదార్చినారు. ఆయన వెంట గాదె చెన్నారావు ఒంటెద్దు సాయిలు దార్ల సురేష్ నేరేటి ఆనంద్ రావు ఎలమర్తి సత్యనారాయణ నీలాల నరసింహులు బొందల రాంబాబు బొందల శ్యాంబాబు తదితరులున్నారు.



# గొర్రెల బాధితుల్ని ఆదుకోవాలి

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**

**తిరుమలాయపాలెం మే 16 ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన 80 గొర్రెలు, కూసుమంచి మండలం లాల్ సింగ్ తండ లో గడ్డి మందు కొట్టిన పెసర చేను తిని దాదాపు 80 గొర్రెలు మరణించినాయి. పేదలైన బయన్న, కొమరయ్య, గాలయ్య, లింగయ్య, నరేస్ లు తీవ్రంగా నష్టపోయినారుఅని వెంటనే .స్థానిక శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి బాధితులని తక్షణమే ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కోరుతున్నది. మరణించిన గొర్రెల దగ్గరికి బాధితులను ఓదార్చుట కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బృందం వెళ్ళటం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బాధితులను ఓదార్చడం జరిగింది తక్షణమే బాధిత కుటుంబాలను ఆదుకోవాలని నష్టపోయిన గొర్రెల కాపరిల గొర్రెలకు దాదాపు 10 నుండి 15 లక్షల నష్టం జరిగిందని ఈ నష్టాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే గొర్రెల కాపరులకు అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు



# ప్రశ్నించే గొంతుక, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి**

**పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ విజ్ఞప్తి**



**తిరుమలాయపాలెం, మే 16, ప్రజా జ్యోతి :** ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ, వరంగల్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు.

# ప్రజలలో బిజెపి పార్టీ గ్రాఫ్ పెరిగింది



పని చేశారని ప్రశంసించారు. ధర్మానికి, అధర్మానికి , నీతికి అవినీతికి ఈ ఎన్నికలు ప్రతీకలని తాండ్ర తెలిపారని అన్నారు. అంతేగాక తాను ఖమ్మం ప్రజలను నమ్ముకున్నాను.. కాంగ్రెస్, బీఆర్ఎస్ డబ్బు సంచులు నమ్ముకున్నారని తెలియజేశారని చెప్పారు. ఖమ్మం ప్రజలను నేను నమ్ముకున్నాను కాబట్టి నా వైపు నిలబడతారని వారు ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలతో అన్నారని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ మాదిగ మాట్లాడుతూ నిశ్శబ్ద విప్లవం జరిగిందన్నారు. గత ఎన్నికలకు భిన్నంగా బీజేపీ ఈ ఎన్నికలను పరిశీలిస్తే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయనే చందంగా ఉందన్నారు. బిజెపి గ్రాఫ్ భారీగా పెరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాలు ఇచ్చిన మరు క్షణం నుంచే ప్రచారాన్ని ఉధృతం చేసి బిజెపికి తోడు, నీడగా నిలిచామన్నారు. తమ భవిష్యత్తు కోసం మాదిగ బిడ్డలందరూ బిజెపికి అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు నేరెళ్ళ శ్రీనివాస్, శ్యామ్, సరస్వతి, విజయారెడ్డి, టీడీపీ నాయకులు హరీష్, పృథ్వి, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూవ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించండి

**డాక్టర్ వేముల ప్రవంతి**

**బోనకల్, మే16, ప్రజాజ్యోతి:** మండల పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వేముల ప్రవంతి పారా మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ తరపున జాతీయ డెంగ్యూ డే కార్యక్రమం సందర్భంగా ప్రజలకు అవగాహన ప్రదర్శన చేసి పిహెచ్సి కి వచ్చిన ప్రజలకు వివరించి డెంగ్యూ వ్యాధి గురించి సంపూర్ణముగా వివరించే కర పత్రాలు పంపిణి చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవంతి మాట్లాడుతూ రానున్న వర్షాకాలసీజన్ లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రతి ఒక్కరు మంగళ,శుక్ర వారాలు డ్రైడే పాటించాలని,డ్రైనేజ్ సంపూర్ణముగా చేయడం ద్వార డెంగ్యూ వ్యాధి నుండి కాపాడు కోవచ్చు అని



,దోమలు పుట్ట కుండా,కుట్టకుండా జాగ్రత్త పడాలని చెప్ప డం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది శ్రీనివాసరావు, సూపర్వైజర్స్,సిస్టర్స్ ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఎస్.కె. అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి (గాన మాధురి)


**ఖమ్మం కల్చరల్ మే 16 ప్రజా జ్యోతి. :** ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘ భవనం లో 19-05-2024 ఆదివారం సాయంత్రం 6.00 గంటల నుండి ఎస్.కె. అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి (గాన మాధురి) కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా తెలుగు మరియు హిందీ సినీ మధుర గీతాలు ఆలపించబడతాయని దీనికి అందరూ ఆహ్వానితులే అని అధ్యక్షులు ఎస్.కె.అంజాద్ పాషా తెలిపారు. సినీ మధుర గీతాలను గాయకులు ఎస్.కె.అంజాద్ పాషా , ఎన్.వి.రమణ, కె.జనార్ధన్రావు, యం.డి.జాఫర్, ఎన్.ప్రకాష్,



ఆకుల గణపతిరాజు, మోహన్ క్రిష్ణ లు మరియు గాయనీమణులు నాగస్వర్ణశ్రీ, క్రిష్ణశబరి, ఝాన్సీ, పావని మొదలగు వారిచే కార్యక్రమం నిర్వహించబడుచున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా , రవీందర్, మొగిలి, రాంబాబులు. యిట్టి కార్యక్రమానికి సౌండ్ సిస్టమ్ తిరుమల వారు అందిస్తున్నారని కావున అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

## నీటి సంపులో పడి చిన్నారి మృతి

**సత్తుపల్లి ప్రజా జ్యోతి మే 16 ఆర్. సి.:** నీటి సంపులో పడి ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు



తెలిపిన వివరాలు ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి కేదార్ దాస్ భార్యతో కలిసి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో తాపీ పని నిమిత్తం వచ్చారు. తల్లి తండ్రి తన కుమారుడు బలరాంపూర్ సాయిరాం 2 ద్వారకాపురి కాలనీలో నూతన గృహ నిర్మాణం పనిలో నిమగ్నమై ఉండగా చిన్నారి ఆడుకుంటూ నీటి సంపులో పడిపోయాడు.. తల్లిదండ్రుల కు చిన్నారి కనపడ పోయేసరికి చుట్టుప్రక్కల వెతికినారు. ఎక్కడ కనిపించపోయేసరికి పని చేసే దగ్గర నీటి సంపులో చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు. హుటాహుటిన హాస్పిటల్ తీసుకుపోయిన ఫలితం లేకపోయింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. తండ్రి ఫిర్యాదుతో పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'డబుల్' ఇళ్లను పూర్తి చేయాలి

**స్థాయీ సంఘాల సమావేశంలో జడ్పీ చైర్మన్ కంచర్ల**

**భద్రాద్రి కొత్తగూడెం, :** నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ కంచర్ల అధ్యక్షతన స్థాయీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు వంద ఎకరాల భూమి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఇంటి నంబర్ లేని గృహాలకు యూజర్ చార్జీలు వసూలు చేసి ఇంటి నంబర్, విద్యుత్ మీటర్ పొందే విధంగా చూడాలని డీపీవోను కోరారు. వచ్చే వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు శానిటేషన్ పనుల కోసం ప్రణాళిక రూపొందించాలన్నారు. పౌష్టికాహార పథకం కింద ఆరు నెలల నుంచి మూడేళ్ల వయస్సు ఉన్న పిల్లలు లబ్ధి పొందుతున్నారని, వీరికి బాలామృతంతోపాటు నెలలో 16 రోజులు గుడ్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో ప్రసూనరాణి, జెడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# విజయం మనదే

▫ గాంధీభవన్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ కోఆర్డినేటర్ నాగా సీతారాములు

**ఖమ్మం ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి.:** పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన దృష్ట్యా గాంధీ భవన్ వార్ రూమ్ లో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ మాజీ శాసనమండలి సభ్యుడు కపిలవాయి దిలీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ నిర్వహించిన రివ్యూ కు ముఖ్య అతిథిగా ఏఐసిసి జనరల్ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపా దాస్ మున్షి హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ కోఆర్డినేటర్ నాగా సీతారాములు మాట్లాడుతు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం, వైరా, సత్తుపల్లి, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో పర్యటించి వివిధ కుల సంఘాల, వర్గాలకు చెందిన నాయకులను కలిసి ఏ విధంగా కాంగ్రెస్ కు ఓటేసేలా కన్విన్స్ చేశారో అన్నది



తెలిపి ఆయా నియోజకవర్గాల పోలింగ్ సరళిని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్య నాయకులు ఈఎంసి సభ్యులు టిపిసిసి ఉపాధ్యక్షులు, జివి వినోద్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి, మాజీ మంత్రి పుష్పలీల, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, 17 పార్లమెంట్ నియోజకవర్గాల నుండి 45 మంది కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు రాష్ట్ర యూత్ కార్యదర్శిగా మాటేటి రవి

**ఖమ్మం మే 16 ప్రజా జ్యోతి.:** తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా ఖమ్మం పట్టణానికి చెందిన మాటేటి రవిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య నియమించారు.ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు ముఖ్య కార్యకర్తల సమావేశం దేవయ్య పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మాటేటి రవికి రాష్ట్ర యూత్ కార్యదర్శి నియామక పత్రాన్ని అందించారు.ఖమ్మం పట్టణం బొక్కలగడ్డ ప్రాంతానికి చెందిన మాటేటి రవి మున్నూరుకాపు సంఘం అభ్యున్నతికి ఎంతోగానో కృషిచేశాడని రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య కొనియాడారు.మున్నూరుకాపు కులంలో యూత్ అందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి సంఘం బలోపేతానికి కృషి చేయాలని కొండా దేవయ్య సూచించారు.మాటేటి రవిని రాష్ట్ర యూత్ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆయన్ని రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,వలసాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు ,



జిల్లా నాయకులు కనిశెట్టి నరసయ్య, డిస్ని నరసయ్య, శెట్టి బాస్కర్,యూత్ నాయకులు అనిరుద్, రమణ, ఉప్పలయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి భారీ ఎత్తున చేరికలు

**బోనకల్, మే 16,ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.గురువారం పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పటీసీ మోదుగు సుధీర్ బాబు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారికీ నాయకులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సంధర్భంగా నూతనంగా పార్టీలోకి చేరిన వారు మాట్లడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఏమాత్రం న్యాయం చేకూరలేదని, కనీసం




ఇల్లు లేని వారికి ఇల్లు రేషన్ కార్డులు లాంటి వాటిని కూడా పొందలేకపోయామని కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆశించి గ్రామ అభివృద్ధి కోసం పార్టీలోకి చేరడం జరుగుతుందని అన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాత్రమే మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సత్తా ఉన్న నాయకుడు అని తెలిపారు.పార్టీలోకి చేరిన వారిలో తాటికొండ లాజరు,సుందర్ రావు,వెంకటేశ్వర్లు, ప్రేమ్ కుమార్,రాజు,రవికుమార్,జేర్రిపోతుల వెంకటేష్, గాలి కోటయ్య, గుడిద శంకర్ తదితరులున్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

కొత్తగూడెం అర్బన్, మే 16 : ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తామని, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రూ.500 చొప్పున రైతులకు బోనస్ చెల్లించాలని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీరును నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసిందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం కొనుగోళ్ల విషయంలో తాలు, తూకాల్లో కొర్రీలు పెడుతూ అన్యాయం చేస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, వనమా రాఘవేందర్రావు, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్పాషా, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, పట్టణ, మండల కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత విప్లవ దార్శనికుడు మారోజు వీరన్న



**ఖమ్మం మే 16 ప్రజా జ్యోతి.** దేశంలో బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి సంక్షేమం వ్యవస్థ మార్పుతోనే సాధ్యమని, అందుకు ఐక్య విప్లవ కార్యాచరణ అవసరమని గ్రహించి , దశాబ్దాల ముందే భారత విప్లవ విప్లవ పథం మార్గాన్ని నిర్దేశించిన మారోజు వీరన్న భారత విప్లవ దార్శనీకుడని సామాజిక న్యాయ జె ఎ సి చైర్మన్, ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రు నాయక్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి కొనియాడారు. గురువారం మారోజు వీరన్న 25వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిజం , అంబేద్కర్ ఇజం రెండు కలగలిపి దేశంలో నూతన విప్లవ భావజాలం నిర్దేశించిన మారోజు వీరన్న నేటి విప్లవకారులకు మార్గదర్శకుడని తెలి ఫారు. మారోజు వీరన్న స్వగ్రామం సూర్యాపేట జిల్లాలోని కరివిరాల కొత్త గూడెం లో మారోజు వీరన్న స్తూపం , విగ్రహం ఎదుట నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దివంగత మారోజు వీరన్న సతీమణి చైతన్య , దిశా , ఆయన కుటుంబ సభ్యులు , గ్రామ పెద్దలు వీరనారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు ఎస్ కే.నజిమా నాయకులు జ్యోతి , చందు , త్రివేణి , వీరన్న నాయక్ , రవీంద్ర నాయక్ పాల్గోన్నారు.



# 20లోగా మరమ్మతులు పూర్తి కావాలి

భద్రాచలం/ బూర్గంపహాడ్, మే 16: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మరమ్మతు పనులన్నింటినీ ఈ నెల 20లోపు పూర్తి చేయాలని, వాటి చిత్రాలను తన కార్యాలయానికి పంపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఆదేశించారు. బూర్గంపాడు మండలంలోని ఉప్పుసాక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డార్మెటరీ, తరగతి గదులు, టాయిలెట్లు, వాష్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.. డార్మెటరీకి ఉన్న వెంటిలేటర్లకు మెష్ ఏర్పాటు చేయాలని, వాష్ రూమ్, తరగతి గదుల గోడలను ఫినాయిల్తో శుభ్రం చేయించాలని, పిల్లలందరూ మంచాలపై పడుకునే విధంగా విశాలంగా గదులను ఏర్పాటు చేయాలని, మూడు బెడ్లకు ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో ఇప్పచెట్లను కానీ, పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండే మొక్కలను నాటించాలని సూచించారు.